చెరువులు నింపాలని ఆర్డీవోకు వినతి

ఆర్డీవో అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నల్లగొండ రూరల్, మే 28: నీటి ఎద్దడి వల్ల మండలంలోని గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు నుంచి గ్రామాల్లోని చెరువులు నింపాలని నల్లగొండ మండల బీఆర్ఎస్ శ్రేణులు బుధవారం ఆర్డీవో అశోక్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువుల్లో నీరు లేకపోవడంతో భూగర్భజలాలు అడుగంటి బోర్లు పోయడం లేదన్నారు. తాగటానికి కూడా నీరులేదన్నారు. ప్రధానంగా అప్పాజీ పేట, బుద్దారంలో చిట్టడి భిక్షం రెడ్డికి పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారం చెల్లించి కాల్వలు తీయించాలని కోరారు. దోమలపల్లి, రాములబండ, నర్సింగ్‌భట్ల, కంచనపల్లి, రంగారెడ్డి నగర్, దోనకల్, గుండ్లపల్లి, కాకులకొండారం, అన్నెపర్తి గ్రామాల్లో చెరువులు నింపడానికి అవకాశం ఉన్నందున వెంటనే ఈ చెరువులు నింపేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో మాజీ ఎంపీపీ నారబోయిన భిక్షం, మాజీ జడ్పీటీసీ తుమ్మల రాధాలింగస్వామి, మండల అధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బడుపుల శంకర్, మామిళ్ల సైదులు, పోకల సైదులు, దేవరంపల్లి శ్రీనివాస్ రెడ్డి, చెల్లా రెడ్డి, భీమనపల్లి నగేశ్ ఉన్నారు.

అవెన్యూ ప్లాంటేషన్ అవినీతిపై విచారణ చేపట్టాలి

సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందచేస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ, మే 28: మిర్యాలగూడ మున్సిపాలిటీలో అవెన్యూ ప్లాంటేషన్‌పై జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఎం నాయకులు బుధవారం ఇన్‌చార్జి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం టూటౌన్ కార్యదర్శి బావండ్ల పాండు మాట్లాడుతూ 2023లో గ్రీన్‌బడ్జెట్ కింద పట్టణంలోని బైపాస్ రోడ్డులో నందిపాడు బైపాస్ నుంచి ఖలీల్ దాబా వరకు అవెన్యూ ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని సుమారు రూ.70లక్షల నిధులు మంజూరు చేశారన్నారు. ఆ నిధులతో 90రోజుల్లో ప్లాంటేషన్ ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ సంబంధిత కాంట్రాక్టర్ పనులు చేపట్టలేదన్నారు. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికలు రావడం మున్సిపల్ అధికారులు బదిలీ కావడంతో పనులు నిలిచిపోయాయని, ఇప్పుడు మొక్కలు నాటకుండానే అవెన్యూ ప్లాంటేషన్ కింద మంజూరైన రూ.70లక్షల నిధులను చెక్కు రూపంలో డ్రా చేశారని విమర్శించారు. ఈ విషయం పత్రికల్లో ప్రచురితం అయిందన్నారు. మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వన్‌టౌన్ కార్యదర్శి మల్లు గౌతం రెడ్డి, నాయకులు ముడావత్ రవినాయక్, అయూబ్, గోవర్ధన్, మాధవరెడ్డి, కోడిరెక్క మల్లయ్య, కృష్ణయ్య, చారి, పాపారావు, నాగేశ్వర్‌రావు నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్న విద్యార్థులకు భోజనం అందజేస్తున్న లయన్స్‌క్లబ్, రైస్‌మిల్లర్స్ ప్రతినిధులు

మిర్యాలగూడ టౌన్,మే 28: లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ, రైస్‌మిల్లర్స్ సహకారంతో పట్టణంలోని మేరెడ్డి స్మారక గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ పోటీ పరీక్షల ప్రిపరేషన్ కోసం పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి వస్తున్న వారికి ఇబ్బందులు కలుగవద్దనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు పోటీ పరీక్షలకు ప్రిపేరై అనుకున్న లక్ష్యాలు సాధించి, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకు రావాలన్నారు. దివంగత మంచుకొండ సత్తెమ్మ జ్ఞాపకార్థం, లయన్స్‌క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ యానగండ్ల లింగయ్యకళావతి పెండ్లిరోజు సందర్భంగా దాతృత్వం వహించినందుకు వారిని అభినందించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ మిర్యాలగూడ ట్రెజరర్ లయన్ బీఎం నాయుడు, సీనియర్ లయన్ లీడర్స్ ముక్కపాటి వెంకటేశ్వరరావు, ఏచూరి మురహరీభాగ్యలక్ష్మి, క్యామ వెంకటేశం, సింగు రాంబాబు,సైదులు, రామిరెడ్డి, గుంటూరు జనార్దన్, ఎల్ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

గుర్తింపులేని ప్రైవేట్ కళాశాలలు రద్దు చేయాలి

డీఐఈవోకు బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున వినతి

రామగిరి, మే 28: జిల్లాలో ప్రభుత్వ గుర్తింపులేని ప్రైవేట్ జూనియర్ కళాశాలలను రద్దు చేయాలని కోరుతూ గురువారం బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ఆధ్వర్యంలో డీఐఈవో దస్రూనాయక్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ జూనియర్ కళాశాలలు సిండికేట్ వ్యాపారంతో విద్యను అందిస్తున్నాయన్నారు. దీంతో పేదలకు విద్య దూరమయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీఆర్ఎస్‌వీ నాయకులు దుబ్బాక రామకృష్ణ, కొల్లరి నగేశ్, లింగయ్య, శివశంకర్, అంజి తదితరులున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED TEACHERS
Wanted Teachers: Devarakonda, Mathes, English, Social, Hindi, Science, Contact: 9603864518.

PLOT FOR SALE
★సాగర్ హైవే, విజయవాడ హైవేలలో తక్కువ ధరలో అపార్ట్‌మెంట్ ప్లాట్లు, Indp. ప్లాట్లు & ఓపెన్ ప్లాట్లు HMDA/DTCP అప్రూవల్ LRS గల ప్లాట్లు కలవు. 9603444402.
NT-331100

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
సంప్రదించండి:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777625, 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

పారిశుధ్య కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి, మే 28:అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో డివిజన్ స్థాయి పారిశుధ్య, తడి, పొడి చెత్త సేకరణ, సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్, కంపోస్టు తయారీపై మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రస్తుతం గ్రామాల్లో ప్రజాప్రతినిధులు లేనందున పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పని చేయాలన్నారు. ప్లాస్టిక్ నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తడిపొడి చెత్తను వేరుచేసి ప్రజల నుంచి సేకరించి ప్రభుత్వం నిర్మించిన డంపింగ్ యార్డుల్లో ఎరువుల తయారు చేయాలని సూచించారు. పారిశుధ్య కార్మికులతో పనులు చేయించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. దేవరకొండ డివిజన్ పరిధిలోని 743 మంది పారిశుధ్య కార్మికులకు ప్రతి ఏడాదీ రూ.10లక్షల ఇన్సూరెన్స్ పాలసీ చెల్లించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. అర్హత కలిగిన ప్రతి పారిశుధ్య కార్మికుడికీ ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయిస్తానన్నారు. పంచాయతీ కార్యదర్శులు, కార్మికులు చేసే ఉద్యోగం నాయకుల కోసం కాదని, ప్రజల కోసం నిజాయితీగా పని చేసేవారికి తోడుగా తాను ఉంటానని, కార్మికుల సమస్యలు ఏమీ ఉన్నా పరిష్కరిస్తానన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణూధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు దూదిపాల శ్రీధర్‌రెడ్డి, వంగాల ప్రతాప్‌రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, ఎంఏ సిరాజ్ ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఉట్కూరి వేమన్‌రెడ్డి, పసునూరి యుగేంధర్‌రెడ్డి, కుంభం శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణ రెడ్డి, డీఎల్పీవో శంకర్ నాయక్, ఎంపీడీవో బాలరాజారెడ్డి, అధికారులు, కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

దేవరకొండలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందజేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), మే 28: అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పట్టాల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనేది ప్రభుత్వ లక్ష్యమన్నారు. మొదటి ప్రాధాన్యతలో ఇండ్లు రానివారు అధైర్యపడవద్దన్నారు. ఇండ్ల మంజూరు పత్రం పొందిన లబ్ధిదారులు 30రోజుల్లో గృహాల నిర్మాణాన్ని ప్రారంభించాలని, లేనట్లయితే మంజూరు రద్దవుతుందన్నారు. బేస్మెంట్ వరకు వచ్చిన తక్షణమే రూ.లక్ష ఖాతాలో జమ అవుతుందని చెప్పారు. అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ..జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాను పారదర్శకంగా, శాస్త్రీయ పద్ధతి, నిబంధనలతో రూపొందించామన్నారు. జాగ ఉన్నవారికి మాత్ర మే మంజూరు చేశామన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో మొత్తం 2,346 మంజూరు ఉత్తర్వులు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, ఎంపీడీవో డానియల్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, దొంతం అలివేలు సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు వేణుధర్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, మాజీఎంపీపీలు వంగాల ప్రతాప్‌రెడ్డి, ముత్యాల సర్వయ్య యాదవ్, గోవిందుయాదవ్, దూదిపాల రేఖ, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వడ్త్యా దేవేందర్‌నాయక్, మాజీ జడ్పీటీసీ అరుణాసురేశ్‌గౌడ్, ఏవీరెడ్డి, బుజ్జీలచ్చిరాంనాయక్, బద్యానాయక్, మల్లారెడ్డి, గిరి, హరికృష్ణ, రాంసింగ్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

పత్తి విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

తిరుమలగిరి(సాగర్), మే 28: పత్తి విత్తనాల కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఏవో హర్షిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఆమె మాట్లాడుతూ మండలంలో 18వేల నుంచి 20వేల ఎకరాల్లో రైతులు పత్తిసాగు చేసే అవకాశం ఉందన్నారు. మార్కెట్‌లో పేరుపొందిన కంపెనీ విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. దానికి సంబంధించిన బిల్లుల రసీదులు కూడా తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన షాపుల్లో పత్తి విత్తనాలు కొనుగోలు చేసి అధిక దిగుబడి సాధించాలన్నారు. మండలంలో ఎవరైనా నకిలీ పత్తి విత్తనాలు అమ్మినట్లయితే మండల వ్యవసాయాధికారి ఫోన్ నెంబర్ 8977751350ను సంప్రదించాలన్నారు. వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చందంపేట, మే 28: రేషన్‌కార్డుదారులు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ పౌర సరఫరాల శాఖ అధికారి హనుమంతు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌర సరఫరాల ద్వారా జూన్‌లో మూడు నెలల సన్న బియ్యం పంపిణీ కోసం స్టాక్ గోదాంకు వస్తున్నందున డీలర్లు సమయానికి సన్నబియ్యాన్ని తీసుకుపోవాలని సూచించారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని సూచించారు. డీలర్లు అందుబాటులో ఉండి దేవరకొండ స్టేజ్ 2 గోదాముకు వచ్చి స్టాక్ పొందాలని సూచించారు. ఇప్పటికే ట్రాన్స్‌పోర్ట్‌కు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. జూన్ మొత్తం సన్న బియ్యం పంపిణీ ఉంటుందని పేర్కొన్నారు.

31న పీహెచ్‌సీ భవనం ప్రారంభం

నిడమనూరు, మే 28: మండలకేంద్రంలో రూ.1.56 కోట్లతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్యకేంద్రం భవనాన్ని ఈనెల 31న ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి ప్రారంభించనున్నారు. షార్ట్ సర్క్యూట్‌తో పాత ఆరోగ్య కేంద్ర భవనం దగ్ధమైన సంగతి తెలిసిందే. ఎస్సీ బాలికల వసతిగృహంలో తాత్కాలికంగా పీహెచ్‌సీని ఏర్పాటు చేసి సేవలందిస్తున్నారు. రోగులకు సేవలందించేందుకు నూతన భవనం అనివార్యంకావడంతో అధికారులు భవనాన్ని సిద్ధం చేస్తున్నారు. మూడేండ్లుగా భవనం పనులు నత్తనడకన సాగగా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి సందర్శనతో భవనాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్దే పనులు ఊపందుకున్నాయి. ఈనెల 31 న నూతన పీహెచ్‌సీ భవనం ప్రారంభోత్సవానికి అధికారులు చర్యలు చేపడుతున్నారు. పీహెచ్‌సీ భవనంతోపాటు అదేరోజు పార్వతీపురం పంచాయతీ భవనాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభిస్తారు.

మానసిక ప్రశాంతతకు యోగా దోహదం

ఆయిటిపాములలో బ్రోచర్ విడుదల చేస్తున్న వైద్యాధికారి ఊర్మిళ

కట్టంగూర్/చండూరు, మే 28: మానసిక ప్రశాంతతకు యోగా దోహదపడుతుందని ఆయుష్ డిస్పెన్సరీ వైద్యాధికారులు ఊర్మిళ అన్నారు. బుధవారం కట్టంగూర్ మండలంలోని ఆయిటిపాముల ఆయుష్మాన్ ఆరోగ్యమందిరంలో, చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించే యోగా ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చండూరులో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఉదయం 6 గంటలకు నుంచి ఎనిమిది గంటల వరకు యోగా నేర్పిస్తారని ఆసక్తి గలవారు ఆరోగ్య కేంద్రానికి వచ్చి యోగా నేర్చుకోవాలన్నారు. అనంతరం ఆయిటిపాముల పల్లె దవాఖాన ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతో శారీరక, మానసికంగా మార్పులు రావడంతోపాటు ఏకాగ్రత పెరుగుతుందన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో జూన్ 21 వరకు నిర్వహించే యోగా దశాబ్ది వేడుకల్లో ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం వేడుకల బ్రోచర్ విడుదల చేశారు. కార్యక్రమంలో ఫార్మాసిస్టులు ఉమారాణి, సైదులు, యోగా మాస్టర్లు శరత్, నిర్మల, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బెటాలియన్ పోలీసులకు ఉచిత వైద్య పరీక్షలు

నల్లగొండ సిటీ మే 28 : బెటాలియన్ పోలీసులకు సంకల్ప సూపర్ స్పెషాలిటీ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు కమాండెంట్ వీరయ్య తెలిపారు. బుధవారం సంకల్ప సూపర్ స్పెషాలిటీ దవాఖాన ఆధ్వర్యంలో బెటాలియన్ పోలీసులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవలో ఉండే పోలీసులు వైద్య పరీక్షల కోసం హైదరాబాద్‌కు వెళ్తున్నారన్నారు. ఇప్పుడు అలాంటి అవసరం లేకుండా నల్లగొండలోనే ఆరోగ్య భద్రతా పథకం ద్వారా పోలీస్ కుటుంబాలకు సంకల్ప దవాఖాన ఆధ్వర్యంలో వివిధ రకాల వైద్యసేవలు అందించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ నర్సింగ్ వెంకన్న, డాక్టర్లు షర్మిల, చక్రాధర్, రఘునందన్, ముదాబీర్, శ్రావణి ఉన్నారు.

స్పెషలాఫీసర్‌గా అమిత్ బాధ్యతల స్వీకరణ

మిర్యాలగూడటౌన్, మే28: మిర్యాలగూడ మున్సిపాలిటీ స్పెషలాఫీసర్‌గా నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానికసంస్థలు)మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, డీఈఈ వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, రెవెన్యూ ఆఫీసర్ జ్ఞానేశ్వరి, టీపీఎస్ అంజయ్య మొక్క అందజేసి శాలువాతో సన్మానించారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయ పరిస్థితి, అధికారుల పని తీరును తెలుసుకున్న ఆయన విలేకరులతో మాట్లాడారు. విధులకు సక్రమంగా రాని టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ సోమయ్యను రాష్ట్ర టౌన్ ప్లానింగ్ డైరెక్టర్‌కు సరెండర్ చేసినట్లు తెలిపారు. పూర్తి స్థాయిలో పనిచేసే టౌన్‌ప్లానింగ్ అధికారిని నియమించాలని డైరెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సుబ్రహ్మణ్యం, నరేందర్, వెంకట్‌లకు షోకాజ్ నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. కార్యాలయంలో పనిచేసే ముగ్గురికి సెక్షన్లు మార్చినట్లు తెలిపారు. సక్రమంగా విధులు నిర్వహించని వారిని ఉపేక్షించేది లేదని, వారి పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థల పరిశీలన

సాగర్‌లో స్థలాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ

నాగార్జునసాగర్, మే 28: నాగార్జునసాగర్ నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి నాగార్జునసాగర్‌లో బుధవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ స్థల పరిశీలన చేశారు. నియోజకవర్గంలో పెద్దవూర, అనుముల, తిరుమలగిరి సాగర్ మండలాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అనువైన స్థలసేకరణ కోసం పరిశీలన చేస్తున్నారు. ఇప్పటికే పెద్దవూర మండలంలోని చలకుర్తిలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు భూములను కలెక్టర్ ఆధ్వర్యంలో పరిశీలించారు. బుధవారం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీలోని బీసీ గురుకుల పాఠశాల వెనుక భాగంలో, నాట్కో ఫార్మా క్వార్టర్స్ పక్కన పరిశీలన చేశారు. వీరితోపాటు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇన్‌చార్జి ఎస్ఈ మల్లికార్జునరావు, పెద్దవూర తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు రాఘవేంద్ర రావు, రమేశ్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

చందంపేట(దేవరకొండ), మే 28: లారీని బైక్ ఓవర్‌టేక్ చేసే క్రమంలో లారీ చక్రాల కిందపడి ఇద్దరు మృతి చెందిన ఘటన దేవరకొండ పట్టణ కేంద్రంలో బుధవారం ఉదయం చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం..కొండమల్లేపల్లి వైపు నుంచి దేవరకొండ మీదుగా వెళ్తున్న లారీని వెనుక నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం ఓవర్‌టేక్ చేసే క్రమంలో మనోజ్ థియేటర్ వద్ద లారీకి తగలడంతో వెనుక చక్రాల కిందపడి ఇద్దరు మృతి చెందారు. మృతులు డిండి మండలానికి చెందిన శ్రీశైలం(44), నాగర్‌కర్నూల్ జిల్లా రాచర్లపల్లికి చెందిన బుచ్చయ్య(40)గా గుర్తించారు. మృతదేహాలను దేవరకొండ దవాఖానకు తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహులు తెలిపారు.

నకిరేకల్‌లో మరో వ్యక్తి...

నకిరేకల్, మే 28: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణకేంద్రంలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఛత్తీస్‌గఢ్ బిలీసాపూర్‌కు చెందిన చరణ్‌దాస్(36) ప్రైవేటు బస్సు క్లీనర్‌గా పనిచేస్తున్నాడు. అమ్మీస్ ట్రావెల్స్‌కు చెందిన బస్సు ఛత్తీస్‌గఢ్ జగదల్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు మంగళవారం రాత్రి బయలుదేరింది. బుధవారం తెల్లవారుజామున నకిరేకల్ బైపాస్‌లోని చందంపల్లి ఫ్లై ఓవర్ వద్ద ఇద్దరు ప్రయాణికులను ఎక్కించుకునేందుకు డ్రైవర్ బస్సు నిలిపాడు. క్లీనర్ లగేజీని బస్సు డిక్కీలో పెడుతుండగా హైదరాబాద్ శ్రున్న డీసీఎం అతడిని ఢీకొట్టింది. ప్రథమచికిత్స తర్వాత నార్కట్‌పల్లి కామినేనికి తరలించారు. పరిస్థితి విషమించి మృతిచెందాడు.

అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు

అడవిదేవులపల్లి, మే 28: అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రాగ్యానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ఉల్సాయిపాలెం సమీపంలోని సర్వే నెం.145 గుట్ట ప్రాంతంలోని ప్రభుత్వ భూమిలో కొద్ది రోజులుగా దామరచర్ల మండలానికి చెందిన ఓ వ్యక్తి జేసీబీతో అక్రమంగా మట్టి తరలిస్తున్నాడు. స్థానికుల సమాచారంతో తహసీల్దార్ ఘటనా స్థలాన్ని పరిశీలించి వాహనాలను అక్కడి నుంచి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మట్టి తరలిస్తే వాహనాలు సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ శ్యామ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ స్వామి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అక్రమంగా మట్టి తరలిస్తున్న ప్రదేశాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ రాగ్యానాయక్

16.6 అడుగులకు చేరిన శాలిగౌరారం ప్రాజెక్టు నీటిమట్టం

నిండుకుండలా శాలిగౌరారం ప్రాజెక్టు

శాలిగౌరారం, మే 28: శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు క్రమేపీ పెరుగుతున్నది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా నీరు చేరుతున్నది. మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రామన్నపేట మండలం పల్లివాడ హెడ్‌వర్క్ వద్ద నుంచి సుమారు 30కిలోమీటర్ల దూరంలో ఉన్న శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు చేరుతుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 21అడుగులు కాగా, ప్రస్తుతం 16.6 అడుగుల వరకు నీరు వచ్చి చేరింది.

మామిడితోటలో గంజాయి సాగు

రైతులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు

పెద్దఅడిశర్లపల్లి మే 28: మండలంలో గంజాయి అలజడి మళ్లీ మొదలైంది. దుగ్యాల శివారులోని మామిడితోటలో గంజాయి సాగుచేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో విచారణ చేపడుతున్నారు. ఇప్పటివరకు ఈ ప్రాంతంలో గంజాయి విక్రయిస్తుండగా తాజాగా సాగు చేస్తుండడంతో కలవరం మొదలైంది. దుగ్యాల రెవెన్యూ శివారులోని పెద్దఅడిశర్లపల్లి మండల కేంద్రానికి సమీపంలో దుగ్యాలకు చెందిన రైతు వద్ద కౌలుకు తీసుకున్న పొలంలో మామిడి, బత్తాయితోపాటు అంతర్గతంగా కంది సాగు చేస్తున్నారు. ఇందులోనే గంజాయి మొక్కలు పెంచుతున్నారు. పోలీ